## నేడు మునగాలకు మంత్రులు భట్టి, ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాక



**కోదాడ-అక్టోబర్ 5 (సత్యనిష్ఠ)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,సూర్యాపేట జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి మునగాలకు రానున్నారు. మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసన సభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల ద్వారా మునగాల మండలం ఎస్ ఎం పేట వద్ద 9.60 కోట్ల వ్యయంతో కమ్యూనిటీ కిచెన్ హాల్ శంకుస్థాపన కార్యక్ర మాన్ని విజయ వంతం చేయ వలసిందిగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటయ్య ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల ముఖ్య నాయకుల తోటి అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు సర్పంచుల తోటి సమావేశం నిర్వహించారు. అనంతరం హెలిపాడ్ పాయింట్, సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.




# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

06 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## దళిత మహిళ మాధవిపై దాడి చేసిన

# అమర్ నాథ్‌ను అరెస్ట్ చేయాలి

- **నిందితుడి అరెస్ట్‌లో పోలీసులు నిర్లక్ష్యం వీడాలి**
- **కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**
- **మాధవి కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు**



**చింతపల్లి-అక్టోబర్ 5(సత్యనిష్ఠ)**

అక్టోబర్ 2న గ్రామసభ జరుగుతుండగా దళిత మహిళ వివోఏ గనిపల్లి మాధవి నీ కులం పేరుతో దూషించి కాలితో తల్లి కింద పడేసి హత్యాయత్నానికి పాల్పడిన పీకే మల్లేపల్లి గ్రామ పెత్తందారుడు కొప్పోలు అమర్ నాథ్ గౌడ్ ను తక్షణమే అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు వీసికే పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్ కెవిపిఎస్ నల్గొండ జిల్లాకార్యదర్శి పాలడుగు నాగార్జున పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలోబాధిత దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవి కుటుంబాన్ని కేవీపీఎస్, విసికె ప్రజాసంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు పరామర్శించారు. మాధవి నుండి ఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం దాడిచేసిన దుండగుడి భార్య గతం లో డ్వాక్రా గ్రూపు సభ్యురాలిగా గ్రామ సర్పంచ్ గా ఉండడం రెగ్యులర్ డబ్బులు చెల్లించకపోవడంతో పలుమార్లు అడిగినానని సర్పంచ్ గా ఉన్న మమ్ముల్ని డబ్బులు ఖఅడుగుతావ అని అప్పటి నుండి కక్ష్య పెంచుకున్నదాన్ని తాను అవినీతికి పాల్పడితే జిల్లా అధికారులకు పిర్యాదు చేసి చట్టబద్ధంగా వ్యవహరించాలి కాని గ్రామ సభలో తనను మాదిగ లం ... అని కులం పేరుతో దూషించి కింద పడేసి కొట్టి హత్య చేయడానికి ప్రయత్నించడని ఆవేదన వ్యక్తం చేశారు తనకు బెస్ట్ వి ఓ ఏ అవార్డ్ వచ్చిందని తనను కావాలని కక్షతో దౌర్జన్యం చేస్తున్నారని.చెప్పారు సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను గ్రహించాలన్నారు త లక్షణమే అరెస్టు చేయాలని ఆమె చెప్పింది. అమర్ నాధ్ తో తనకు ప్రాణహాని ఉందని తమ కుటుంబానికి ఏమి జరిగినా అమర్ నాథ్ కుటుంబం బాధ్యత వహించాలనీ ఆమె చెప్పారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ గ్రామ సభ సందర్భంగా గనిపల్లి మాధవిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటన అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిందన్నారు దళిత మహిళపై బహిరంగంగా దాడి చేయడం ప్రజాస్వామ్య సమాజంలో సహించగూడదని చెప్పారు గ్రామ సభలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సి ఉండగా, ఒక మహిళను కులం పేరుతో అవమానించడం, అసభ్య పదజాలంతో దూషించడం, దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు, ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వి సి కె రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్ మాట్లాడుతూలి బహిరంగంగా ప్రజల సమక్షంలో దళిత మహిళపై దాడి జరిగితే పోలీసులు నేటి వరకు అరెస్ట్ చేయకపోవడం విచారకరమన్నారు దాడులు జరిగినప్పుడు చట్టపరమైన పూర్తి రక్షణ కల్పించాలన్నారు గ్రామంలో పెత్తందారులు మహిళలందరినీ ఏకం చేసి మాధవి కుటుంబం పై దౌర్జన్యానికి ఉసిగొల్పు తున్నారని చెప్పారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూలి నల్లగొండ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పర్యవేక్షించి, ఆ జిల్లాలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు, కుల వివక్ష ఘటనలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టపరమైన రక్షణ, న్యాయం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దళితులు, గిరిజనులపై కుల వివక్షకు, దాడులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ దారుణాన్ని ఖండించాలన్నారు. ఈ పర్యటనలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య ,దేవరకొండ నియోజక వర్గ కార్యదర్శి పెరిక విజయ్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాములు, అబ్బయ్య నరసింహ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఆటంకాలు కల్పిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు



**నార్కట్‌పల్లి- అక్టోబర్ 5(సత్యనిష్ఠ):** నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన వంటేపాక నాగరాజు నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన ఇంటి నిర్మాణానికి గ్రామానికి చెందిన ముప్పిడి లింగాలు (తండ్రి లక్ష్మయ్య) అనవసరంగా అడ్డంకులు సృష్టిస్తూ, వరుసగా కేసులు పెట్టి మానసికంగా వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.వంటేపాక నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం, తన ఇంటికి ముగ్గు పోసిన నాటి నుంచి ఇంటి పడమర వైపున కిటికీ ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటూ తనపై కేసు మీద కేసు పెడుతున్నారని ఆరోపించారు. గ్రామ పెద్దలు సూచించిన విధంగా ఇంటి నిర్మాణం చేపట్టినప్పటికీ, తిరిగి వివిధ కారణాలు చూపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. సుమారు రూ.55 లక్షల వ్యయంతో ఇంటిని నిర్మిస్తున్నానని, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత పలువురు పరిశీలించి వాస్తు ప్రకారం కిటికీ ఉండాల్సిన అవసరం ఉందని సూచించారని చెప్పారు. దీంతో మళ్లీ నిర్మాణంలో మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల తనకు తీవ్ర ఆర్థిక నష్టం, మానసిక వేదన కలుగుతోందని పేర్కొన్నారు. తన కుటుంబానికి ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తూ పరువు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించిన నాగరాజు, ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నార్కట్‌పల్లి ఎస్ఐను కోరారు. తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

## కల్లూరి పెద్దమ్మ జ్ఞాపకార్థంగా అన్నదానం



**నార్కెట్ పల్లి, అక్టోబర్ 05( సత్య నిష్ఠ):**నార్కెట్ పల్లి,బ్రాహ్మణ వెల్లెంల వాస్తవ్యులు కీ శే కల్లూరి పెద్దమ్మ జ్ఞాపకార్థంగా వారి కొడుకు కోడలు వెంకటేశం అండాలు కలిసి, బిక్షాటన చేసే వారికి,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 655 రోజున అన్నదానం చేయడం జరిగింది.కొడుకు కల్లూరి వెంకటేశం మాట్లాడుతూ మా అమ్మ ప్రేమ వెలకట్టలేనిది, పెద్దమ్మ గారు ఎంతో కష్టపడి మమ్మల్ని ఇంత పెద్దగా తీర్చి దిద్దరు, వారి ఆత్మ చల్లగా ఉండాలి సంవత్సరం రోజున నిరుపేదల మధ్యలో మా అమ్మ కీ ఇష్టమైనా విధంగా అన్నదానం చేసినందుకు మా అమ్మ సంతోషిస్తుంది అనుకుంటున్నాము, పితృదేవతలు, వారి దీవెనలు ఉండాలి అని వారు మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు, మేం ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పారు, ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లోకల్లూరి వెంకటేశం అండాలు బోడిగా స్వామి, రాచకొండ మధు, హేమలత, బోడిగా మౌనిక,సైదులు, రాజు, రాజేష్, యశ్వంత్, మైత్రి మెడికల్ హాల్ రామోజు నాగచారి,గుంటూరి ఈశ్వర్ రావు విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమం నిర్వహణ



కోదాడ - అక్టోబర్ 5 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం ,కాగిత రామచంద్రపురం గ్రామం లో పోషణ్ అభియాన్ పేరిట "పోషణ మాసం" కార్యక్రమాన్ని అంగన్వాడీ రెండు(1,2) కేంద్రాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీమతి చక్రాల ఉమాపిచ్చయ్య, అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయు రాలు) దోసపాటి ప్రమీల, అలుగుపల్లి లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ లు సైదులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అంగన్వాడి కేంద్రాల లో నమోదు చేసు కున్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు మరియు చిన్నారి బాల బాలికలు మొదలగు వారు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు బాల బాలికలకు నడిగూడెం మండల సూపర్వైజర్ సరిత సూచనల మేరకు పోషణ కు సంబంధించిన సూచనల ను మరియు పోషణ కిట్లను అందజేయడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక ప్రముఖ జాతీయ మిషన్. ముఖ్య వివరాలు, పథకం ప్రారంభం మార్చి 8, 2018న రాజస్థాన్ లోని జుంజును లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించారు.లక్ష్యం: కౌమార బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు మరియు 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లల లో పోష్టికాహార లోపం, రక్తహీనత మరియు తక్కువ బరువు తో జన్మించడం వంటి సమస్యల ను తగ్గించడం. పోషణ్ 2.0: ప్రస్తుతం ఈ పథకం మిషన్ పోషన్ 2.0 లోకి మార్చబడి, అంగన్ వాడీ కేంద్రాల ద్వారా మరింత సమర్థ వంతంగా అమలు చేయ బడుతోంది.

ప్రధాన ఉద్దేశాలు

శిశువులు మరియు మహిళల్లో ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడం.

జీవితం లో మొదటి 1,000 రోజుల ప్రాముఖ్యత పై (గర్భధారణ నుండి పుట్టిన రెండు సంవత్సరాల వరకు) అవగాహన కల్పించడం.

టెక్నాలజీ ఆధారిత పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా అంగన్‌వాడీ సేవల నిజ-సమయ పర్యవేక్షణ చేయడం. పోషణ వాటిక (న్యూట్రి-గార్డెన్స్) ద్వారా స్థానికంగా తాజా కూర గాయలు, పండ్ల ను అందుబాటు లోకి తేవడం. పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

- **రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలి**
- **నిరుద్యోగ సమస్యపై మండలిలో పోరాడుతా**
- **పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్**



నల్లగొండ -అక్టోబర్ 5( సత్య నిష్ఠ)

నిరుద్యోగ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ అన్నారు. ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్టు ప్రకటించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓటు 90 వేల రెండో ప్రాధాన్యత ఓటు సాధించి బిఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని, ప్రధాన పార్టీలకు ముచ్చమటలు పట్టించానని అన్నారు. 90% పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పిసిసి రెడ్డి కాంగ్రెస్‌గా మారిందని అన్నారు. బిఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తుందని అదే జరిగితే ఆ రెండు పార్టీలను, బీసీలు 100 శాతం బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. రెండు పార్టీలు హైబ్రిడ్ మొక్కలను తెర మీదకి తెస్తున్నాయని, జన సంబంధం లేని వారు, తెలంగాణ అస్తిత్వం తెలియని వారు, డబ్బుల సంచులతో పోటీ చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానాలు బీసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో కోర్టుల్లో నాటకలాడి బీసీలను నిండా ముంచిందని, ఇప్పుడు బీసీలకు సీట్లు కేటాయించడానికి అవకాశం ఉన్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 10% కూడా లేని ఓసీలు 70 శాతం అసెంబ్లీని కబ్జా పెట్టారని అన్నారు.గత 15 ఏండ్లుగా నిరుద్యోగుల కోసం, తెలంగాణ సమాజం కోసం పనిచేసానని అటు బిఆర్ ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు 18 కేసులు పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన నిరుద్యోగుల పక్షమే తప్ప ఏ ప్రభుత్వానికి అంట కాగలేదని, ప్రాణాలు ఫణంగా పెట్టి మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేసానని, లక్షల మందికి తన ఆన్‌లైన్ పాఠాల ద్వారా తక్కువ ఫీజుతో, ఉచితంగా పాఠాలు బోధించానని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నడి రోడ్డుపై నిలబడి పోలీసుల దీర్ఘంధాలు చేధించుకుంటూ, నిత్యం కోర్టు మెట్లు ఎక్కుతు నిలబడి గొంతు ఎత్తానని నిరుద్యోగులు, బిసిలు, ఎస్‌సి, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడతారని అన్నారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కేవలం 13 వేల ఉద్యోగాలు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతుందని, నిరుద్యోగులను నిండా ముంచిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రెండు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీని పాతంలోకి తొక్కుతారని విమర్శించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నాన్ లోకల్ కబ్జాలో ఉందని, పరిశ్రమలు, ఐటీ సెక్టార్, పెట్టుబడులు,ఉద్యోగాలు 80 శాతం ఇప్పటికే ఆంధ్రుల గుప్పెట్లో ఉన్నాయని వాపోయారు. శివసేన స్ఫూర్తితో నాన్ లోకల్ గో బ్యాక్ నినాదంతో ఉద్యమం చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పన తన ఎన్నికల నినాదని ప్రకటించారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల ప్రకటన ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పవర్ సెక్టార్ లో 5300 ఉద్యోగాలతో ఆర్థిక శాఖ ఆమోదం పొందిన ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. 25 వేల ఉద్యోగాలతో మెగా డిఎస్సిని ఉద్యోగ క్యాలెండర్లో ప్రకటించినా ఇప్పటివరకు దిక్కు లేదన్నారు. సర్కారు బడిని బాగు చేస్తామని రేవంత్ రెడ్డి ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏమీ లేదన్నారు. 33 జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఉద్యోగులు గా మార్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పిఆర్సి లేదు, 6ణాలు పెండింగ్లో పెట్టారని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచక ఏజెన్సీల పేరుతో ప్రభుత్వంలోని పెద్దలు రక్తం తాగుతున్నారని విమర్శించారు. పేరుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, తెలంగాణ అస్తిత్వంను ఆంధ్రుల గుప్పెట్లో పెట్టారని భౌగోళిక తెలంగాణ తప్ప సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని, తెలంగాణ ఉన్నత కులాల చేతిలో బందీ అయ్యిందని, ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాల్లో చైతన్యం ఓటు రూపంలో వచ్చినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలందరూ ఐక్యమైనప్పుడే మనకు న్యాయం జరుగుతుంది. ఈ ఊడిగం ఇంకా ఎన్నాళ్లు అని ప్రశ్నించారు. మేమెంతో మాకంత నినాదంతో చేతులు బిగించాల్సిన అవసరం ఉందన్నారు. బడ్జెట్లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించాలని విద్యా, వైద్యం పూర్తిగా ఉచితంగా అందినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యమైనట్లుగా భావించాలని అన్నారు. ఈ సమావేశంలో కె.వి గౌడ్ ప్రణీత్ నవీన్ రెడ్డి కిరణ్ రవి కొండల్ మహేష్ సురేష్ సంధ్య ఇందు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

- **ఖాళీగా ఉన్న పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి**
- **గ్రంథాలయంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై మెటీరియల్ పంపిణీ చేసిన ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్**



కోదాడ - అక్టోబర్ 05 (సత్యనిష్ఠ) నిరుద్యోగ యువత పై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వివిధ శాఖల లో ఖాళీగా ఉన్న కొలువులను తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పట్టణ పరిధి లోని గ్రంథాలయం లో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు యూనిక్, ఐరైజ్ ప్రముఖ ఇన్స్టిట్యూట్ కు సంబంధించిన మెటీరియల్ ను ఉచితంగా శ్రీకాంత్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గతం లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనీ ప్రభుత్వాలకు తగిన గుణ పాటాలు చెప్పిన సంగతి విధితమే ఈ ప్రభుత్వం కూడా అలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ కొలువుల ను తక్షణ మే భర్తీ చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనని అలాంటి నిరుద్యోగులను ఓటు బ్యాంకుగా వాడుకొని వారిపై సవతి తల్లి ప్రేమ చూపించడం అది సరైనది కాదని అన్నారు. గ్రంథాలయం లో చదువుతున్న నిరుద్యోగ యువతకు అన్ని సౌకర్యాలు కల్పించడం లో ప్రభుత్వము, ప్రజాపతినిధులు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమం లో బత్తుల కిట్టు, ఉదయ్ యాదవ్, పందిటి నవీన్, రాజేష్, ప్రసన్నకుమార్, శ్రీ వాస్తవ్, నిరుద్యోగ యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి గట్కా పోటీలకు నడిగూడెం గురుకుల విద్యార్థిని షేక్ జాస్మిన్ ఎంపిక



**కోదాడ - అక్టోబర్ 5 (సత్యనిష్ఠ)** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వత్సల్య ఇంజినీరింగ్ కళాశాల లో ఎస్జిఎఫ్ఐ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన 70 వ, ఎస్జిఎఫ్ఐ యూనిఫైడ్ నల్గొండ జిల్లా స్థాయి గట్కా పోటీలలో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థిని షేక్ జాస్మిన్ అండర్-14 బాలికల విభాగం లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధి లోని వివిధ పాఠశాల లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీ ల్లో షేక్ జాస్మిన్ అద్భుత ప్రతిభ ను కన బరిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం పట్ల నడిగూడెం గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ చింతల పాటి వాణి అభినందనలు. ఈ సందర్భంగా నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడు తూ, తమ పాఠశాల విద్యార్థిని షేక్ జాస్మిన్ గట్కా క్రీడ లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వ కారణమని అన్నారు. జాస్మిన్ క్రీడా ప్రతిభ ను అభినందిస్తూ, భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే జాస్మిన్‌కు క్రమ శిక్షణతో శిక్షణ అందించి రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేసిన మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్ను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అభినందించారు. విద్యార్థుల కు క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తూ, గట్కా వంటి క్రీడల్లో శిక్షణ ఇవ్వడం అభినంద నీయమని అన్నారు. షేక్ జాస్మిన్ రాష్ట్ర స్థాయి లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి నడిగూడెం గురుకుల పాఠశాలకు, నడిగూడెం మండలానికి మరియు సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# సంస్కార భారతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**నల్గొండ- అక్టోబర్ 5 (సత్య నిష్ఠ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సంస్కార భారతి తెలంగాణ ఆధ్వర్యంలో అక్టోబర్ 9న నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మరియు ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థ (డైట్ కళాశాల) లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఈరోజు ఆయా కళాశాలల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కన్నెబోయిన శ్రీధర్ మరియు సామాజిక కార్యకర్త పొట్టిపాక నాగరాజు,కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు,సంస్కార భారతి ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 9న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల్లో మహిళలు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంస్కార భారతి ప్రతినిధులు పిలుపునిచ్చారు.శ్రీధర్ గారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మన సంస్కృతిని భావితరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

# దేవాదాయ ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలి

- **భారతీయ జనతా పార్టీ**

**సత్య నిష్ఠం ఆర్ సి హుజూర్నగర్**

హుజూర్నగర్ మండలంలోని దేవాలయ భూములను మరియు ప్రభుత్వ ఆస్తులను కబ్జాదారుల నుండి కాపాడాలని ,బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా దేవాలయ భూములు కబ్జా చేసి ఆక్రమణ చేసుకుంటున్నా వారిపై చర్యలు తీసుకోవాలి అని కోరుతూ ఆర్ డి ఓ కు అట్టి కౌవులు దారులచే వినతి పత్రం అందించి అనంతరం ఆయన మాట్లడుతూ ఇట్టి భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినటువంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు మొదటగా హుజూర్నగర్ రెవెన్యూ పరిధిలోని 509 సర్వేనెంబర్ లో గల దేవాదాయ భూములను ములకలపల్లి సామ్రాజ్యం భర్త అచ్చాలు అనువారు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి శిస్తు కడుతూ 100 సంవత్సరాల నుండి కౌలుదారులుగా ఉన్నారని, సర్వేనెంబర్ 281లో భువనగిరి వెంకటలక్ష్మి నాగావళి అను ఆమె రికార్డులను ఆసరా చేసుకొని పలువురికి రిజిస్ట్రేషన్లు చేసి ఇట్టి దేవాదాయ భూమి పైకి వస్తున్నారని, భువనగిరి వెంకటలక్ష్మి నాగావళి అనువారు 1973 సీలింగ్ యాక్ట్ ప్రకారం ఆ భూములను ఎప్పుడో ప్రభుత్వానికి ఇచ్చేశారని వాటిని అక్రమంగా రిజిస్టర్ విక్రయం ద్వారా పొంది వేరొకరికి రిజిస్ట్రేషన్లు చేశారని , సంబంధిత అధికారులు కూడా ఎటువంటి




విచారణ జరపకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని తెలియజేయడం జరిగింది. అట్టివారు దేవాలయ భూమీ పైకి వచ్చి కౌలు దారులను ఇబ్బందులు పెడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, సర్వే నంబర్ 458 లో సాగర్ కాలువకు సేకరించిన భూమిని, భువనగిరి సామ్రాజ్యం అను వారు 9.16 ఎకరముల భూమిని వేరొకరికి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని ఇట్టి భూమిని భువనగిరి సీతారామమ్మ అనువారు 1973లోనే సీలింగ్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి ఇచ్చేశారని తెలియజేస్తూ వాటికి తగిన ఆధారాలను ఆర్డిఓ గారికి అందిచమని పైన తెలిపినటువంటి సర్వే నెంబర్లలో గల భూములు ప్రోహిభి టెడ్ లిస్టులో ఉన్నగాని మున్సిపల్ కమిషనర్ గారు సరైన విచారణ జరపక్కుంటా చీూజ లెటర్ ఇచ్చారని , తగిన ఆధారాలు చూపెడుతూ ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు క్యాన్సిల్ చేయాలని తెలియజేయడం జరిగింది బూరుగడ్డ దేవాలయానికి సంబంధించి 1.10 కుంటల భూమిని నిషేధిత జాబితాలో ఉన్నాగాని సంబంధిత అధికారులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి అది వివాదం అవటంతో మళ్లీ నిషేధిత జాబితాలో పెట్టారని అదేవిదంగా హుజూర్నగర్ రెవెన్యూ పరిధిలో గల 514 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని 1983 లోనే సులభ కాంప్లెక్స్‌కి కేటాయించగా అట్టి భూమినిఅక్రమంగా కొంతమంది కబ్జాదారులు రిజిస్ట్రేషన్ చేసుకొని వేరొకరికి అమ్ముతున్నారని విషయాలపై తగు చర్యలు తీసుకోవాలని లేనిచో వారం రోజుల్లో భారతీయ జనతా పార్టీ తరఫున నిరాహార దీక్ష మరియు హుజూర్నగర్ పట్టణ బంద్ చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుందూరు కోటిరెడ్డి, చిత్తలూరి సోమయ్య, బెల్లంకొండ నరేష్, సోమగాని ప్రదీప్, కంటు నాగరాజు, గుండా గోపి, పైడిమర్రి విజయ్, కొప్పెర సాయిరాం, శ్రావణ్, ఆకం శ్రీలత వీరితోపాటు స్థానికులు బాధిత రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివ కుమార్ గౌడ్‌పై ఓవైసీ ఆరోపణలు సరికాదు

- **ఖైదీలకు బెయిల్ మంజూరు చేసే అధికారం కోర్టులకే ఉంటుంది**
- **జైలు అధికారులకు కాదు**
- **ఆ మాత్రం ఎంపీ గారికి అవగాహన లేదా?**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

**హైదరాబాద్- అక్టోబర్ 5( సత్యనిష్ఠ )** చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌పై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చేసిన ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీన ర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. జైలు అధికారులపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఒక న్యాయవాది హత్య కేసులో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ జైలు సూపరింటెండెంట్‌కు లంచం ఇచ్చి బెయిల్ పొందాడని ఎంపీ అసదు ద్దీన్ ఓవైసీ ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. ఖైదీలకు బెయిల్ మంజూరు చేసే అధికారం కోర్టులకు మాత్రమే ఉంటుందని, జైలు సూపరింటెండెంట్ కు లేదా ఇతర జైలు అధికారులకు బెయిల్ మంజూరు చేసే అధికారం ఉండదనే కనీస న్యాయపరమైన అవగాహన ఎంపీ గారికి లేదా? అని లింగం గౌడ్ ప్రశ్నించారు.కోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం జైలు నిబంధనలు, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఖైదీని విడుదల చేసే ప్రక్రియను జైలు అధికారులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

